# WEC - SEMINAR (2022 - 2023)

## ఆత్మవిశ్వాసంతో అడ్డంకులను అధిగమించాలి

- 'మహిళా సాధికారిత' సదస్సులో ఐఐసీటీ శాస్త్రవేత్త డాక్టర్ కైసర్
- ఉన్నత విద్యతోనే మూఢ నమ్మకాలకు దూరం కాగలమని వ్యాఖ్య
- హైదరాబాద్ సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ బాలభాస్కర్ అధ్యక్షతన సదస్సు

**వేద న్యూస్, హైదరాబాద్:**

బాలికలు, మహిళలు ఆత్మవిశ్వాసంతో అన్ని అడ్డంకులను అధిగమించి, ఉన్నతస్థానాలకు చేరుకోవాలని ప్రఖ్యాత ఐఐసీటీ శాస్త్రవేత్త డాక్టర్ కైసర్ జమిల్ వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లోని ప్రభుత్వ సిటీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఆచార్య పి. బాలభాస్కర్ అధ్యక్షతన శనివారం జరిగిన మహిళా సాధికారిత సదస్సులో కైసర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. శాస్త్రసాంకేతిక రంగాలలో మహిళా శాస్త్రవేత్తలు ఎన్నో సవాళ్లను అధిగమించవలసి



మిగతా 4వ పేజీలో..

వేద న్యూస్

19 Mar 2023 - Page 1

ఉంటుందని, అయి నా వెనుకంజ వేయక కష్టపడి వాటన్నింటినీ ఎదుర్కొని ముందుకు సాగాలని సూచించారు. ఉన్నత విద్య వల్లే మూఢ నమ్మకాలకు దూరం కాగలుగుతామని చెప్పారు. మరో అతిథిగా హాజరైన ఆరోగ్య శాఖ ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ అనురాధ మాట్లాడుతూ.. సామాజిక మాధ్యమాలలో మహిళలపై జరుగుతున్న హింస వల్ల తల్లిదండ్రులు వారిని ఫోన్లు, కంప్యూటర్లకు దూరం పెట్టకూడదని తెలిపారు. సైబర్ నేరాలకు గురి కాకుండా ఉండాలంటే ఏమి చేయాలో, ఎలా పరిష్కరించుకోవాలో నేర్పించాలని సూచించారు. సైబర్ నేరాలను సత్వరమే పోలీసుల దృష్టికి తీసుకురావడం వల్ల మరొకరు అలాంటి ఇబ్బందులకు గురి కాకుండా కాపాడొచ్చని స్పష్టం చేశారు. కాలేజీల్లో కూడా ఈ రకమైన అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సును డాక్టర్ శ్రీదేవి సమన్వయం చేయగా, డాక్టర్ నర్మద, డాక్టర్ కృష్ణ వేణి, లతారాణి, యాదయ్య, చిత్తరంజన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**హైదరాబాద్ దిశ**



# ఆత్మవిశ్వాసంతో అధిగమించాలి

**ఐఐసీటీ శాస్త్రవేత్త డా.కైసర్**

**దిశ, చార్మినార్ :** బాలికలు, మహిళలు ఆత్మవిశ్వాసంతో అన్ని అడ్డంకులను అధిగమించి, ఉన్నతస్థానాలకు చేరుకోవాలని ప్రఖ్యాత ఐఐసీటీ శాస్త్రవేత్త డా.కైసర్ జమిల్ అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఆచార్య పి.బాలభాస్కర్ అధ్యక్షతన జరిగిన మహిళా సాధికారిత సదస్సులో డా.కైసర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..శాస్త్రసాంకేతిక రంగాలలో మహిళా శాస్త్రవేత్తలు ఎన్నో సవాళ్లను అదిగమించవలసి ఉంటుందని, అయినా వెనుకంజ వేయక కష్టపడి వాటన్నింటినీ ఎదుర్కొని ముందుకు సాగాలన్నారు. ఆరోగ్య శాఖ ప్రాంతీయ సంచాలకులు డా.అనురాధ మాట్లాడుతూ..సైబర్ నేరాలను సత్వరమే పోలీసుల దృష్టికి తీసుకురావడం వలన మరొకరు అలాంటి ఇబ్బందులకు గురికాకుండా కాపాడవచ్చని అన్నారు. కార్యక్రమంలో డా.శ్రీదేవి, డా.నర్మద, డా.కృష్ణ వేణి, లతారాణి, డా.యాదయ్య, డా.చిత్తరంజన్, తదితరులు పాల్గొన్నారు.

దిశ Sun, 19 March 2023
https://epaper.dishadaily.com/c/71955365

**సాక్షి**

# మహిళలు ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

దూద్‌బౌలి: మహిళలు ఆత్మవిశ్వాసంతో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ప్రఖ్యాత ఐఐసీటీ శాస్త్రవేత్త డాక్టర్ ఖైసర్ జమీల్ అన్నారు. శనివారం ప్రభుత్వ సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ పి.బాల భాస్కర్ అధ్యక్షతన జరిగిన మహిళా సాధికారిత సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. శాస్త్ర సాంకేతిక రంగాల్లో మహిళా శాస్త్రవేత్తలు ఎన్నో సవాళ్లను అధిగమించాల్సి ఉంటుందని.. అయినా వెనుకంజా వేయకుండా కష్టపడి వాటన్నింటిని ఎదుర్కొనే ముందుకు సాగాలన్నారు. ఆరోగ్య శాఖ ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ అనురాధ మాట్లాడుతూ.. సామాజిక మాధ్యమాల్లో మహిళలపై జరుగుతున్న హింసతో తల్లిదండ్రులు వారిని ఫోన్లు, కంప్యూటర్లకు దూరం పెట్టకుండా సైబర్ నేరాలకు గురి కాకుండా ఉండాలంటే ఏం చేయాలో నేర్పించాలన్నారు. మహిళా సాధికారిత విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సును డాక్టర్ శ్రీదేవి సమన్వయం చేయగా.. డాక్టర్ నర్మద, డాక్టర్ కృష్ణవేణి, లతారాణి, డాక్టర్ యాదయ్య, డాక్టర్ చిత్తరంజన్, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.